# 27. ఎన్ని జన్మము లెత్తంగ

**పల్లవి :**

ఎన్ని జన్మము లెత్తంగ వలయునో ఏలాగు తాళుదు ఓ రామా ॥

**అనుపల్లవి :**

నన్నింత కన్నడ సేయుట నీకు న్యాయము గాదు సుమీ ఓ రామా ॥ఎన్ని॥

**చరణములు :**

1. మొదట ఎరుగని తనమున సగమాయువు
నిదుర పాలై పోయెగా ఓ రామ
పదపడి తక్కిన పదియేండ్లు తెలియని
బాలత్వమున పోయెగా ఓ రామ ॥ ఎన్ని ॥

2. వదల యౌవనము పరభామల వలల
దగుల నాయెగా ఓ రామ
ముదిమిని సంసార కూపములో జిక్కి
మునిగి తేల నాయెగా ఓ రామ ॥ ఎన్ని ॥

3. తను వస్థిరంబని తారక నామము
తలపోయలేనైతిగా ఓ రామ
దినదినము పొట్ట కొఱకై దీనుల వేడి
దీనత్వమొందితిగా ఓ రామ ॥ ఎన్ని ॥

4. అనుదినము గురూపదేశ యోగము
అభ్యసింపనైతిగా ఓ రామ
ఎనసి నిమిషమైన మీ పాదముల పైన
మనసు నిల్పనైతిగా ఓ రామ ॥ ఎన్ని ॥

5. వాసిగ నిహములో పడిన పాటు లెల్ల
బాపును నామముగా ఓ రామ
మీ సేవ జేసియు మిమ్మే నమ్మిన భవ-
పాశము లంటవుగా ఓ రామ ॥ ఎన్ని ॥

6. లేశమైన కృపజేసి భద్రాచల వాస
కావగ రావుగా ఓ రామ
ఆశతోనే రామదాసుడ నని మీకు
దోసిలి నొగ్గితిగా ఓ రామ ॥ ఎన్ని ॥

## 27. వరాళి రాగం - మిశ్రచాపు తాళం

45వ మేళకర్త శుభపంతువరాళి జన్యం - సగరిగమపదనిస - సనిదపమగారిస

**పల్లవి :**

; ; సా । స ని దా పా ; ॥ ప మ గా ; । గా రీ రీ సా ॥
. . ఎ । న్ని . . జ . ॥ న్మ . . . । ము . . . ॥

; ; సా । సా , ని గా ; ॥ గా , గ ప మ । పా దా॰ని దపపా ; ॥
. . లె । త్తం . . గ . ॥ వ . ల . . । యు . . నో . . . ॥

; గా ; । గ పా మ దా ; ॥ ద మా ద నీ । సా ; సా ; ॥
. ఎ . । లా . . గు . ॥ తా . . . । కు . దు . ॥

ద ని సా , రి । స ని దా పా ; ॥ ప మ గా ; । గా మా పా దా ॥ నీ ; -
ఓ . . . . । రా . . . . ॥ మ . . . । . . . . ॥ . . -

ఎన్నిజన్మము . . .

**అనుపల్లవి :**

; పా ; । పా , మ దా ; ॥ దా నీ ; । సా రి గ రిస సా , ॥
. న . । న్నిం . . త . ॥ క . . । న్న . . డ . . . ॥

; ; గా । గా రీ రీ సా ॥ స ని రి స ని ద । దా నీ సా ; ॥
. . సే । యు . ట . ॥ నీ . . . . . । . . కు . ॥

; ; గా । ; గా గా ; ॥ గ ప మ గా , । గా రీ రీ సా ॥
. . న్యా । . యము. ॥ గా . . . . । . . దు . ॥

సా ; ; । స ని ద నీ ద ప మ ॥ గా , మా , । దా ; ద సా ని ॥ గా , రి -
సు . . । మ్మి . . . . . . ॥ ఓ . . . । రా . మ . . ॥ . . . -

ఎన్నిజన్మము . . .

**చరణములు :**

1. ; పా దా । పా ; పా పా ॥ ప మ గ గా , । గా మా పా ; ॥
. మొ ద । ట . ఎ ఱు ॥ గ . . ని . । త . న . ॥

ప మ గా , రి । ; రీ సా ; ॥ స ధి రి స ధి ధ । ధీ ; సా ; ॥
ము . న . . । . స గ . ॥ మా . . . . . । యు . వు . ॥

; , స ధీ । గా ; గ రి రీ ॥ గా , పా మ । పా ద ని దప పా మ ॥
. . నిదు । ర . పా . . ॥ లై . . . । పో . . యె . . . ॥

పా మ దా , । దా మా దా నీ ॥ సా ని దపమగా, । గా మా పా ; ॥
గా . . . । . . ఓ . ॥ రా . . . . . . । . . మ . ॥

; , ప దా । పా , మ దా ; ॥ స ని ద నీ , । సా రి గ రిస సా , ॥
. . ప ద । ప . . డి . ॥ త . . . . । క్కి . . న . . . ॥

; , గ గా । గా రీ రీ సా ॥ స ని రి స ని ద । దా నీ సా ; ॥
. . ప ది । యేం డ్లు . ॥ తె . లి . . . । య . ని . ॥

; , గా , । గా ; గా ; ॥ గ ప మ గా , । గా రీ రీ సా ॥
. . బా . । ల . త్వ . ॥ ము . . . . । . . న . ॥

సా ; ; । స ని ద నీ ద ప మ ॥ గా , మా , । దా ; ని స రి గ ॥ , ; రి -
పో . . । యె . . . గా . . ॥ ఓ . . . । రా . మ . . . ॥ . . . -

ఎన్నిజన్మము . . .

(మిగిలిన చరణములు పైదానివలె పాడుకోదగును)